# వరుస చోరీలకు పాల్పడుతున్న

# పాత నేరస్థుడి అరెస్ట్...

## 20 లక్షల సొత్తు స్వాధీనం...



**ఎల్బీనగర్,మహా:** వరస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని పహాడిషరీఫ్ పోలీస్ లు అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి అభరణాలు, నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. గురువారం ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబ్ నగర్ జిల్లాలోని గజులపేట గ్రామానికి చెందిన అల్లం శివ(27) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ప్రస్తుతం హైదరాబాద్ లోని అంబర్ పేట్ లో నివాసం ఉంటున్నాడు.తన విలాసవంతమైన జీవనశైలిని,గంజాయి, మద్యం, సిగరెట్లు, ఆన్లైన్ బెట్టింగ్లకు దుర్వ్యసనాలకు బానిసయ్యాడు.దీంతో తన ఖర్చులను తీర్చడానికి అతను ఆస్తి నేరాలకు పాల్పడటం ప్రారంభించాడు.2023 2024లలో అంబర్ పేట్ ,వెల్దండ, ఊర్కొండ, మిడ్జిల్ ,మంచాల్, కల్వకుర్తి పోలీస్ స్టేషన్లలో నమోదైన తొమ్మిది దొంగతనాల కేసులలో జైలుకు వెళ్లి అక్టోబర్ 2024లో జైలు నుండి విడుదలయ్యాడు.ప్రస్తుతం అతను రోజువారీ ఫైనాన్స్ చేస్తున్నప్పటికీ తన ఖర్చులకు సరిపడా డబ్బు లేకపోవడంతో అతను దొంగతనాలు చేయడానికి నిశ్చయించుకున్నాడు.దీంతో తన ప్రణాళికను అమలు చేయడానికి ఒక ఇనుప రాడ్డుతో ఇండ్ల తాళాలు పగల కొట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో పహాడిషరీఫ్, హయత్ నగర్, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 చోట్లు చోరీలకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తుండగా బుధవారం ఉదయం షాలిబండలో దొంగిలించిన వస్తువులను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పహాడిషరీఫ్ పోలీసులు ఇతను పట్టుబడ్డాడు.అతని విచారణ చేయగా 7 చోట్ల చోరీలు చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద నుండి పోలీసులు 17 తులాల బంగారు అభరణాలు, 41 తులాల వెండి అభరణాలు, రూ. 50 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు పాత నేరస్తుడు శివను పహాడిషరీఫ్ డీఐ జితేందర్ రెడ్డి నేతృత్వంలోని క్రైమ్ బృందం పట్టుకున్నాట్లు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతరెడ్డి, అడిషనల్ డీసీపీ బి.వి.సత్యనారాయణ,ఏసీపీ జానకి రెడ్డి, పహాడిషరీఫ్ సీఐ గురువరెడ్డి,క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడి అరెస్టు

## రూ.20 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**నాగోలు:** వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని వనస్థలిపురం పోలీస్‌లు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద రూ.20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎల్‌బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాలోని గజలపేట గ్రామానికి చెందిన అల్లం శివ (27) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి అంబర్‌పేట్‌లో నివాసం ఉంటున్నాడు. మద్యం, డ్రగ్స్, బెట్టింగ్‌ల వంటి దుర్వ్యసనాలకు బానిసైన శివ డబ్బు కోసం నేరాలను ప్రారంభించాడు. 2023, 2024లలో అంబర్‌పేట్, వెల్దండ, ఊర్కొండ, మిడ్జిల్, మంచాల్, కల్వకుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లాడు. జైలు నుండి విడుదలయ్యాక కూడా తీరు మార్చుకోకుండా వనస్థలిపురం, హయత్‌నగర్, ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 చోట్ల మళ్లీ చోరీలకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తుండగా బుధవారం షాలిబండలో దొంగిలించిన వస్తువులను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా వనస్థలిపురం పోలీసులు పట్టుకున్నారు. అతన్ని విచారణ చేయగా 7 చోట్ల చోరీలు చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద నుండి పోలీసులు 17 తులాల బంగారు ఆభరణాలు, 41 తులాల వెండి ఆభరణాలు, రూ. 50 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. శివను వనస్థలిపురం డిఐ జితేందర్ రెడ్డి నేతృత్వంలోని క్రైమ్ బృందం పట్టుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, అడిషనల్ డీసీపీ బి.వి.సత్యనారాయణ, ఏసీపీ జానకిరెడ్డి, వనస్థలిపురం సీఐ గురువారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

# ఫైనాన్స్ చేస్తూనే ఇండ్లలో చోరీలు

- పాత నేరస్తుడు అరెస్ట్, 20 లక్షల సొత్తు సీజ్

**ఎల్బీనగర్, వెలుగు:** వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని పహాడీ షరీఫ్ పోలీస్ అరెస్టు చేశారు. అతని నుంచి రూ.20 లక్షల విలువైన బంగారం, వెండి ఆభణాలు, నగదు, రెండు బైక్ లు స్వాధీనం చేసుకున్నాడు. మహబూబ్ నగర్ జిల్లాలోని గజలపేటకు చెందిన అల్లం శివజీవనోపాధి కోసం నగరానికి వచ్చి పెద్ద అంబర్ పేటలో నివాసం ఉంటున్నాడు. రోజువారీ ఫైనాన్స్ చేస్తున్నప్పటికీ చెడు వ్యసనాలకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేస్తున్నాడు. ఇనుప రాడ్డుతో ఇండ్ల తాలాలు పగల కొట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. పహాడీ షరీఫ్, హయత్ నగర్, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 చోట్ల చోరీలకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం షాలిబండలో దొంగిలించిన వస్తువులను విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో 7 చోట్ల చోరీలు చేసినట్లు అంగీకరించాడు. అతని వద్ద 17 తులాల బంగారం, 41 తులాల వెండి ఆభరణాలు, రూ. 50వేల నగదు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. గతంలో వెల్దండ, ఊర్కొండ, మిడ్జిల్, మంచాల్, కల్వకుర్తి పోలీస్ స్టేషన్లలో నమోదైన చోరీ కేసుల్లో శివ జైలుకు వెళ్లొచ్చినట్లు పోలీసులు తెలిపారు.

